# ఆం.ప్ర.ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
# వెబ్ కౌన్సిలింగ్ విధి విధానాలు

పాఠశాల విద్యారంగంలో ఉపాధ్యాయులకు తొలిసారిగా వెబ్‌కౌన్సిలింగ్ నిర్వహణకు పాఠశాల విద్యాశాఖ సన్నాహాలు సిద్ధం చేసింది. దీనిపై డైరెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం ఉపాధ్యాయ సంఘాలతో డెమో ఇవ్వడం జరిగింది. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కె.సంధ్యారాణి, జాయింట్ డైరెక్టర్ రమణకుమార్, ఎ.డి. గౌరీశంకర్ మరియు ఫాప్టో, జాక్టో ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు. రేషనలైజేషన్ / బదిలీలకు త్వరలో షెడ్యూల్ విడుదల చేస్తామని అధికారులు తెలియజేశారు. 16వ తేదీ నుండి షెడ్యూల్ ప్రారంభం అయ్యే అవకాశం వుంది.

రేషనలైజేషన్‌కు ముందు 2013లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వారు కోరుకొన్నచోట పోస్టు అవసరం వుంటే వారిని బదిలీలకు ముందు రిలీవ్ చేస్తారు. పోస్టు అవసరం లేకుంటే అలాంటి వారు బదిలీలకు ధరఖాస్తు చేసుకోవల్సి వుంటుంది.

వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలను ఉపాధ్యాయ సంఘాలు స్వాగతించాయి. అయితే డెమో సందర్భంగా అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు వివరణలు ఇచ్చారు. భార్యా భర్తలు బదిలీలకు సంబంధించి సాఫ్ట్‌వేర్ సమగ్రంగా లేదని ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయపడ్డాయి. స్పౌజ్ ప్రాధాన్యతలో కోరుకొనే వారు డివిజన్‌లో గల వేకెన్సీలకు ఆప్షన్ ఇచ్చుకొనే విషయం చర్చ జరుగింది. విద్యాశాఖ నుండి ఉపాధ్యాయ సంఘాలకు, ఉపాధ్యాయులకు వెబ్‌కౌన్సిలింగ్‌పై పూర్తిస్థాయి అవగాహన కల్పించాల్సి వుంటుంది. మండల స్థాయిలో వెబ్‌కౌన్సిలింగ్‌పై అవగాహన కల్పించాలని యుటియఫ్ తరపున కోరాం.

- గతంలో బదిలీల జి.ఓ. 33 మేరకే ప్రస్తుత బదిలీ నిబంధనలు దానికనుగుణంగానే సాఫ్ట్‌వేర్ రూపొందించారు.
- బదిలీ ప్రక్రియ 6 స్థాయిల్లో వుంటుంది. మొదటి స్థాయిలో ప్రాసెస్ మొదలయ్యే నాటికి అప్పటికే వున్న ఖాళీలు, 8 సంవత్సరాల ఖాళీలు, రేషనలైజేషన్ ద్వారా వచ్చిన ఖాళీలు ప్రదర్శిస్తారు.
- ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవడానికి 3 రోజుల సమయం వుంటుంది. దరఖాస్తు **aponline.gov.in** ద్వారా చేసుకోవాలి.
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్నవారు ప్రింట్ తీసుకొని, తరువాత రోజు సంబంధిత ధృవపత్రాలతో ఎం.ఇ.ఓ./హెచ్.ఎం.కు సమర్పించి కన్‌ఫర్మ్ చేసుకోవాలి.
- ఎం.ఇ.ఓ/హెచ్.ఎం. సంబంధిత ధృవపత్రాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి డి.ఇ.ఓగారికి సమర్పించాలి.
- తదుపరి తాత్కాలిక సీనియారిటీ లిస్ట్ ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్లతో వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది.
- ఈ తాత్కాలిక సీనియారిటీ లిస్ట్‌పై ఏదైనా అభ్యంతరాలువుంటే తెలియజేయడానికి ఒక రోజు సమయం వుంటుంది. (మూడు రోజుల సమయం ఇవ్వాలని కోరాం)
- అభ్యంతరాలను సరిచూసుకొని సీనియారిటీ లిస్ట్‌ను పరిశీలించి తన దరఖాస్తును కన్‌ఫర్మ్ చేయాలి. అనంతరం తన మొబైల్‌కు ఒన్‌టైమ్ పాస్‌వర్డ్ వస్తుంది. దీని సహాయంతో వెబ్‌ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. తన దరఖాస్తును కన్‌ఫర్మ్ చేయగానే తను పనిచేస్తున్న పోస్టు ఎరైజింగ్ వేకెన్సీ జాబితాలో చేరుతుంది.
- 8 సంవత్సరాలు నిండిన వేకెన్సీలు, రేషనలైజేషన్ వేకెన్సీలతోపాటు ఎరైజింగ్ వేకెన్సీలు కూడా వేకెన్సీ జాబితాలో కలుస్తాయి.
- వెబ్‌కౌన్సిలింగ్‌నందు ఉపాధ్యాయులు సీనియారిటీలో తమ క్రిందనున్న వారు ఖాళీ చేసిన వేకెన్సీని కూడా ఎంపిక చేసుకోవచ్చు.
- సీనియారిటీ మేరకే (మెరిట్‌లిస్ట్) ఆప్షన్ ఇచ్చుకున్న వేకెన్సీలు పొందే అవకాశం వుంది.
- రేషనలైజేషన్ కాబడే వారు, 8 సంవత్సరాలు నిండినవారు అన్ని వేకెన్సీలకు ఆప్షన్ ఇచ్చుకోవాలి. అయితే తమకు ప్రాధాన్యత కల్గిన వేకెన్సీలు ఎంపిక చేసుకొని మిగిలిన వేకెన్సీలు అన్నింటికి (సెలక్ట్ ఆల్) ఆప్షన్ ఇచ్చుకోవచ్చు.
- రిక్వెస్ట్ బదిలీలు కోరుకొనే వారు బదిలీ దరఖాస్తును కన్‌ఫర్మ్ చేస్తే ప్రాధాన్యతనిచ్చే వేకెన్సీలతో పాటు ప్రస్తుతం తాను పనిచేస్తున్న చోటును కూడా ఆప్షన్ ఇచ్చుకోవాల్సి వుంటుంది. దీని వలన తాము ఎంపిక చేసిన వేకెన్సీలు లభించకపోతే తను ఉన్నచోట ఉండే అవకాశం వుంది.
- 8 సంవత్సరాలు అయిన వారికి తప్పనిసరి బదిలీ కావున డిస్‌ప్లే అయిన అన్ని వేకెన్సీలను ఆప్షన్ ఇవ్వాలి.
- రిక్వెస్ట్ బదిలీ వారు 199 వేకెన్సీ ఆప్షన్ ఇచ్చుకోవచ్చు. ఈ సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతిపాదనను అధికారులు అంగీకరించారు.
- ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు ఆప్షన్ ఇచ్చిన వారు ఇకపై ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోనే పనిచేయాల్సి వుంటుంది. వీరికి 5 పాయింట్లు అదనంగా ఇస్తారు.
- గణితం పోస్టుకు ఆప్షన్ ఇచ్చిన పి.ఎస్. టీచర్స్ ఇకపై గణిత టీచర్స్‌గానే కొనసాగుతారు.
- వెబ్ ఆప్షన్స్‌ను ఎంచుకొనే సమయంలో మనకు కావలసిన వేకెన్సీలను ఇచ్చిన సమయంలో రెండుసార్లు మార్చుకోవచ్చు.
- వెబ్ ఆప్షన్స్ సమయం పూర్తి అయిన తరువాత 5 రోజులలో ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ జనరేట్ అవుతాయి. ఆప్షన్ ద్వారా బదిలీ కాబడిన పాఠశాల తన మొబైల్‌కు ఎస్‌ఎంఎస్ వస్తుంది.
- వెబ్ కౌన్సిలింగ్ ప్రాసెస్‌లో ఉపాధ్యాయులకు ఎదురైన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఇవ్వబడతాయి.

**ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్**

**రాష్ట్ర కమిటీ**